Assembies Of The Living Elohim (1. Tim 3:15) India presents............ తిరుగుబాటు చేయుట సోదె చెప్పుట అను పాపముతో సమానము

# సత్యమునకై పోరాటం

Regd. Monthly Newspaper
**Postal Regd. No. H/APM/01/2009-2011**
Valid upto 12/2011
Posted on 30th of Every Month
**Annual Subscription Rs. 50/-**
To :

Editor & Publisher :
Bro. Isaac E. Kusuma
Malikipuram - 533 253
E.G. Dist. (A.P.) India.

Website : www.aotle-india.org
E-mail : satyamunakaiporatam@gmail.com
Office : Ph : 98493 85038

VOLUME : 13 SEBATH-ADAR 5770 (FEBRUARY 2010) PAGES:4 ISSUE 144

హెచ్చరిక:- ఈ పత్రిక ఖండితముగా సత్యాన్వేషుల కొరకు మాత్రమే గాని క్రైస్తవ మతశాఖల వారి కొరకు కాదు

## అబద్ధ బోధకుల ప్రభురాత్రి భోజన సంస్కారము

ప్రభురాత్రి భోజనము అనే మాట యూదుల క్రొత్త నిబంధనలో కనబడదు. దయచేసి ఈ వాక్యం చదవండి.

**1.Cor 11:23**: For I received from Rebbe, Melech HaMoshiach Adoneinu that which also I transmitted and handed on to you, that Adoneinu Yehoshua, on the very lailah (night) in which he was betrayed, took the Pesach matzoh,
**24**: And, having made the HaMotzi, Rebbe, Melech HaMoshiach offered the betzi'at halechem (breaking of the bread) and said, "ZEH HU VESARI HANNIVTZA BA'ADCHEM; ZOT ASU L'ZIKRONI. ("This is my flesh, which is broken on your behalf. Do this in memory of me.")
**25**: In like manner, after eating the [**Pesach**] seudah, also [after the bracha over] the [Kiddush] Cup, Rebbe, Melech HaMoshiach said, "This [Kiddush] Kos (Cup) is the BRIT CHADASHA [YIRMEYAH 31:31; 32:40] in my DAHM (blood SHEMOT 24:6-8; ZECHARYAH 9:11). This do, as often as you drink, in ZIKARON (remembrance YEHOSHUA 4:7) of me."

***- Orthodox Jewish Bible***

"పస్కా" అనగానే అది పాతనిబంధన పండుగలలో ఒకటి, అది ఇశ్రాయేలీయులకే గాని మనకి కాదు అని వాక్యమెరుగని క్రైస్తవుల బోధ. నిజానికి "పస్కా" అంటే ఏమిటో క్రైస్తవ బోధకులకు గాని క్రైస్తవ విశ్వాసులకు గాని తెలియనే తెలియదని చెప్పవచ్చును. పాతనిబంధన పస్కాకును క్రొత్తనిబంధన పస్కాకును తేడా చెప్పలేని వారు బైబిలును బోధించుట చూస్తుంటే చాలా విచిత్రంగానే ఉంటుంది. ఇశ్రాయేలీయులు లేక యూదులు పస్కాను ఎలా ఆచరించారు? మెస్సీయ తన శిష్యులతో పస్కాను ఎలా ఆచరించాడు? అని తెల్సుకోవలసిన బాధ్యత ప్రతీ క్రైస్తవునికీ ఉన్నది గదా!

ప్రభురాత్రి భోజనము, సంస్కారము, ప్రభువు బల్ల, బల్లారాధన అంటే మాకు తెలుస్తుంది గాని "పస్కా" అంటే మాకు ఎలా అర్థం అవుతుంది అని ఒక క్రైస్తవుడు అన్నాడు. నిజమే మరి ఆయనగారు బైబిలు చదివితేగదా! ఎవడో బోధకుడు చెప్పినమాట విని తల ఊపడమే గాని అసలు బైబిలులో ఏమనిఉంది అని ఎప్పుడైనా పరీక్షించి చదివితే గదా "పస్కా" అంటే ఏమిటో తెలియడానికి?

గురువులేని విద్య గుడ్డివిద్య అన్నట్లు, క్రైస్తవులు వాళ్ళగురువును (యషువ మెస్సీయను) వదిలి పనికిమాలిన బోధకులను, వాక్యమెరుగని అంధులను వెంబడించుచున్నందున అయోమయస్థితిలో పడిపోయారు. మెస్సీయ అడుగుజాడలు (1పేతురు 2:21) వెంబడించుట, మెస్సీయను పోలి జీవించుట (1కొరింథీ 11:1) మెస్సీయ వాడుక (లూకా 4:16) చొప్పున నడచుట తెలియని క్రైస్తవులకు బైబిలు అర్థం అవ్వదు. మత్తయి, మార్కు, లూకా, యోహాను సువార్తలు బాగుగా చదివితే మన గురువు అయిన యషువ మెస్సీయ మాదిరి, అడుగుజాడలు తెలుస్తాయి. **ఆయన తన నోటితో "పస్కా" అని చెపితే, దానిని ఈ క్రైస్తవ దొంగబోధకులు ప్రభురాత్రి భోజనమని, సంస్కారమని, ప్రభువుబల్ల అని, బల్లారాధనని, వేరే పదములతో తప్పుడు అర్థాలు చెప్పి క్రైస్తవులనందరినీ దారి తొలగించారు. అసలు ఈ క్రైస్తవ బోధకులే దయ్యాలు (డెవిల్స్).** గనుకనే **"పస్కా"** అంటే ఏమిటో ఏ డినామినేషను క్రైస్తవుడికీ తెలియడం లేదు. "పస్కా" అంటే ఏమిటి? అని క్రైస్తవులు అడుగుతున్నారంటే, వాక్య విషయంలో వాళ్ళు ఎంత హీనస్థితిలో ఉన్నారో అర్థమవుతుంది. మా ఏరియాలో పేరుమోసిన పెంతెకోస్తు పాస్టరొకడు ఉండేవాడు. అతడికి సహితం **"పస్కా"** అంటే ఏమిటో అర్థం కాలేదు. నాతో వాదిస్తూ పస్కా ఇశ్రాయేలీయులది మనది కాదు అన్నాడు. పెంతెకోస్తు (అంటే వారముల పండుగ) ఇశ్రాయేలీయుల పండుగ మరి నీవు పెంతెకోస్తు సంఘమని పేరు ఎలా పెట్టావు అని అడిగితే, అది క్రొత్తనిబంధనలో ఉన్నది అన్నాడు. చాలా సంతోషం "పస్కా" కూడా క్రొత్తనిబంధనలోనే ఉంది చూడు అన్నాను.

### క్రొత్త నిబంధనలో "పస్కా"ను గూర్చిన వివరణ చూద్దామా!

1. **మత్తయి 26:17** శిష్యులు యషువ నొద్దకు వచ్చి – **పస్కా**ను భుజించుటకు మేము నీ కొరకు ఎక్కడ సిద్ధపరచగోరుచున్నావని అడిగిరి.
2. **మార్కు 14:12** ఆయన శిష్యులు – నీవు **పస్కా**ను భుజించుటకు మేమెక్కడికి వెళ్లి సిద్ధపరచవలెనని కోరుచున్నావని ఆయననడుగగా..
3. **లూకా 22:8** యషువ పేతురును యోహానును చూచి – మీరు వెళ్లి మనము భుజించుటకై **పస్కా**ను మనకొరకు సిద్ధపరచుడని వారిని పంపెను.
4. **యోహాను 12:1** కాబట్టి యషువ తాను మృతులలోనుండి లేపిన లాజరు ఉన్న బేతనియకు **పస్కా** పండుగకు ఆరు దినములు ముందుగా వచ్చెను.

పై వచనములు అన్నీ పస్కాను గూర్చి వ్రాసినవి **"పస్కా"** అంటే యషువ మెస్సీయ ఆయన శిష్యులు ఏమి చేసారు? మేకపిల్లను గాని/గొఱ్ఱెపిల్లను గాని చంపి దాని రక్తము ఒలికించి దానిని అగ్నితో కాల్చి చేదుకూరలతో తిన్నారా? లేక రొట్టె-ద్రాక్షారసం త్రాగినారా? వాక్యంలో పరిశీలిద్దాం..

యావె సమాజం వారే కాదు "పస్కా" ఆచరించు ఎవరూ మేకలను/గొఱ్ఱెలను బలి యివ్వరు. యషువ మెస్సీయయే పస్కా పశువుగా (1కొరింథీ 5:7) బలియైన సంగతి వారికందరికీ బాగుగా తెలుసు. యషువ మెస్సీయ యూదులవలె (మార్కు 14:12/లూకా 22:7) పస్కా పశువును వధించలేదు. ఆయనే మన పస్కా పశువు (1కొరింథీ 5:7) లోక పాపములను తీసివేయు ఎలోహీం గొఱ్ఱెపిల్ల (యోహాను 1:29). యూదులు చేయుచున్న పస్కా పండుగకు, యషువ మెస్సీయ చేయుచున్న పస్కా పండుగకు తేడా తెలియని క్రైస్తవ జనాంగమునకు క్రొత్తనిబంధన మార్గము మాత్రము ఏమి తెలుసు?

మెస్సీయ పస్కాను యూదులు ఆచరించిన విధంగా (మార్కు 14:12/లూకా 22:7) ఆచరించలేదు. యావె నియామక కాలమును అనుసరించి క్రొత్త నిబంధన పద్ధతిలో పస్కా ఆచరించాడు.

### అయితే "పస్కా" ఎప్పుడు?

| | |
|---|---|
| **1. నిర్గమ 12:1-28** | మొదటి నెల 14వ దినము (అంటే నీసాను 14) |
| **2. లేవీ 23:5-8** | మొదటి నెల 14వ దినమున సాయంకాలమందు |
| **3. సంఖ్యా 28:16** | మొదటి నెల 14వ దినమున యావెకు పస్కా పండుగ |
| **4. యెహోషువ 5:10** | ఇశ్రాయేలీయులు గిల్గాలులో దిగి ఆ నెల పదునాలుగవ తేదీన సాయంకాలమున యెరికో మైదానములో పస్కా పండుగను ఆచరించిరి. |
| **5. యెహెజ్కేలు 45:21** | మొదటి నెల పదునాలుగవ దినమున పస్కా పండుగ ఆచరించవలెను. |
| **6. ఎజ్రా 6:19** | చెరలోనుండి విడుదల నొందినవారు మొదటినెల పదునాలుగవ దినమున పస్కా పండుగ ఆచరించిరి |
| **7. ద్వితీ 16:1** | సంఖ్యా 9:2-4, 2రాజులు 23:21, 2దిన 35:1, మొ॥నవి. సంఖ్యా 9:6-14, 2దిన 30:2,3, 13-15 |

### క్రొత్త నిబంధనలో "పస్కా"

| | |
|---|---|
| **1. లూకా 2:41** | **పస్కా**పండుగప్పుడు ఆయన తల్లిదండ్రులు ఏటేట యరూషలేమునకు వెళ్లుచుండువారు (నిర్గమ 13:10) |
| **2. లూకా 2:42** | ఆయన పండ్రెండేళ్లవాడైయున్నప్పుడు **ఆ పండుగ** నాచరించుటకై వాడుకచొప్పున వారు యరూషలేమునకు వెళ్లిరి. |
| **3. మత్తయి 26:18,19** | యషువ తమకాజ్ఞాపించిన ప్రకారము శిష్యులు చేసి **పస్కా**ను సిద్ధపరచిరి. |
| **4. మార్కు 14:16** | శిష్యులు వెళ్లి పట్టణములోనికి వచ్చి ఆయన వారితో చెప్పినట్టు కనుగొని **పస్కా**ను సిద్ధపరచిరి. |
| **5. లూకా 22:13** | వారు వెళ్లి ఆయన తమతో చెప్పినట్టు కనుగొని **పస్కా**ను సిద్ధపరచిరి. |
| **6. యోహాను 12:1** | **పస్కా** పండుగకు ఆరు దినములు ముందుగా వచ్చెను. |
| **7. 1కొరింథీ 5:7** | మెస్సీయ అను మన **పస్కా** పశువు వధింపబడెను. అటులనే ఈ వాక్యములు చదవండి. అ॥కార్య 12:4, 1కొరింథీ 11:23. |

పాతనిబంధన గ్రంథంలో స్పష్టముగా చెప్పిన దానినే క్రొత్త నిబంధనలో మనం చేస్తున్నాము. మెస్సీయ చేసిన మార్పులు మనం గమనిస్తే సరిపోతుంది. క్రైస్తవ బోధకులు మొత్తానికి అసలు పదాలు తీసేసి అర్థాలు మార్చేసి బోధించుట ఏమిటి?

ఇది ఒక ఆచారం, దాంతో మనకి సంబంధం లేదు అని ఒక బోధకుని విమర్శ. నిజమే, ఇది యావె ఇచ్చిన ఆచారం: నిర్గమ 12:26,13:9 తప్పనిసరిగా చేయవలసినదే. యావె ఆచరమును కాదనే హక్కు మానవునికి లేదు.

### ఆచారములు రెండు రకాలు:

1. పరమతండ్రి యిచ్చిన ఆచారం (నిర్గమ 12:26, 13:9)
2. మానవుడు నిర్ణయించిన ఆచారం (మత్తయి 15:9, అ॥కార్య 16:21)

మానవ ఆచారములను బైబిలు ఖండిస్తున్నది. మత్తయి 15:9, కొలస్సీ 2:20, తీతు 1:14, యెషయా 29:13, మీకా 6:16, హోషేయ 5:11.

### అసలు ఆచారం అంటే ఏమిటి?

**ఏదైనా ఒక పనిని రొటీన్‌గా చేయడమే గదా ఆచారం అంటే:** కాదని చెప్పగలరా? మనం నిద్రలేచిన దగ్గరనుండి నిద్రపోయేవరకూ చేసే పనులన్నీ ఆచారములే కాదా? ఆదివారం గుడికి వెళ్లడం, గుడ్‌ఫ్రైడే రోజున ఏడ్వడం, ఈస్టర్ ఆదివారమున ఆనందించడం, డిశెంబర్‌లో క్రిస్ట్‌మస్ చెయ్యడం, డిశెంబర్ 31 వాచ్‌నైట్ సర్వీస్ చెయ్యడం, జనవరి1 క్రొత్తసంవత్సర ఆరాధన చెయ్యడం, పాటలు పాడటం, వాక్యం చదవడం, వినడం, ప్రార్థనలు చెయ్యడం, ఇవన్నీ ఆచారములు కావా? ఇవి మానవులు పెట్టిన ఆచారములు, కాని యావె ఆచారములు వేరు. ఆయన పెట్టిన ఆచారములకు ఒక అర్థముంది. నిర్గమ 12:26 చదవండి తెలుస్తుంది. **పస్కా** చరిత్రను సూచిస్తుంది, మెస్సీయను తెలియపరుస్తుంది. **పస్కా**ను గూర్చి ఎన్నో చెప్పవచ్చును. మీరు చేసే ఆచారాలకు ఉన్న అర్థములేమిటి? అన్నీ అబద్దాలేగదా!

1. ఆదివారం పునరుత్థానం అనే మీ మానవ ఆచారం అబద్ధం
   **అది నీసాను 17వ తేదీ ఆయన పునరుత్థానం.**
2. గుడ్‌ఫ్రైడే అనే మీ మానవ ఆచారం అబద్ధం
   **అది నీసాను 14వ తేదీ ఆయన మరణం.**
3. లెంట్ అనే మీ మానవ ఆచారం అబద్ధం.
   **అది బైబిలు ఖండితంగా చెప్పనిది.**
4. డిశెంబరులో ఆయన జన్మదినం అనే మీ మానవ ఆచారం అబద్ధం
   **ఏతనీము 15వ తేదీ ఆయన జన్మదినం.**
5. డిశెంబర్ 31 వాచ్‌నైట్ సర్వీస్ అనే మీ మానవ ఆచారం అబద్ధం
   **అదారు అనే 12వ నెల ఆఖరిరోజుతో సంవత్సరం అంతం అవుతుంది**
6. జనవరి 1 క్రొత్త సంవత్సరము అనే మీ మానవ ఆచారం అబద్ధం
   **నీసాను 1 క్రొత్త సంవత్సరము**
7. మీరిచ్చే రొట్టె-ద్రాక్షారసం అనే మీ మానవ ఆచారం అబద్ధం.
   **పస్కా అనునది ఆయన ఇచ్చిన ఆజ్ఞ.**

– ఇలా చెప్పుకుంటూ వెళ్లితే క్రైస్తవులు చేసే ఆచారాలన్నీ వాక్య విరుద్ధమే. అసలు క్రైస్తవ్యమే ఒక పెద్ద అబద్దాల పుట్ట. పెళ్ళిళ్ళ దగ్గర మీరు చేసే ఆచార సాంప్రదాయాలు తప్పు కావా? కట్నాలు తీసుకోవడం అన్యుల ఆచారం, అది మీరు వదలలేదే? లంచాలు తీసుకోవడం అన్యుల బుద్ధి, అదీ వదలలేదే? త్రాగుడు, వ్యభిచారం, మోసం, అన్నీ క్రైస్తవులలో కనిపిస్తూనే ఉన్నాయి. అల్లుళ్ళను ఒక చూపు కొడుకులను ఇంకోచూపు, కూతుర్లను ఒక చూపు కోడళ్లను ఇంకోచూపు! అవన్నీ అన్యుల బుద్ధులు (ఆచారాలు) కావా? అవకాశం దొరకాలేగాని ఏదీ వదలరు, ఎక్కడా తగ్గించుకోరు గాని సత్యము విషయము దగ్గరకొచ్చేసరికి మాత్రం ఆచారమనడం ఎంత సమంజసమో మీకు మీరే స్వపరీక్ష చేసుకోండి. మీ వివాహ తేదీలు, మీ పుట్టుక తేదీలు, మీ వాళ్లు చనిపోయిన తేదీలు: ఆ తేదీల్లో మీరు ఆడే నాటకాలు, మీరు ప్రదర్శించే హంగు ఆర్భాటం ఆచారాలు కావా? పరమతండ్రి ఆచారములను వెక్కిరించకండి పతనమైపోతారు జాగ్రత్త.

### "పస్కా" రొట్టె మరియు సాధారణ రొట్టె:

క్రైస్తవ బోధకులెవరికీ పస్కా రొట్టెకు సాధారణ రొట్టెకు తేడా తెలియదు. పస్కా రొట్టె సం॥రానికి ఒక్కసారే విరుస్తారు (నిర్గమ 13:10, లూకా 2:41) మెస్సీయ తన పరిచర్య $3^{1/2}$ సం॥లలో ఎన్నో రొట్టెలు విరిచి ప్రజలకు పంచినప్పటికీ అవి అన్నీ **పస్కా** రొట్టెలు కావు.

| | | |
|---|---|---|
| 1. | 5000 మంది తినిన రొట్టెలు | మత్తయి 14:15-21 |
| 2. | 4000 మంది తినిన రొట్టెలు | మార్కు 8:1-9 |

3. అపోస్తలుడైన సౌలు ఓడలో విరిచిన రొట్టె అ॥కార్య 27:33-35
4. మెస్సీయ ఎమ్మాయి మార్గంలో విరిచిన రొట్టె లూకా 24:30-35
5. శిష్యులు ఇంటింటా విరిచిన రొట్టె అ॥కార్య 2:46,47
6. సౌలు అర్ధరాత్రి తినిన రొట్టె అ॥కార్య 20:7-12
7. అనుదిన ఆహారము (రొట్టె) మత్తయి 6:11
8. క్షయమైన ఆహారము (రొట్టె) యోహాను 6:26,27

మొ॥లగు ఇవన్నీ సాధారణ రొట్టెలు. ఇవి పస్కాకు సంబంధించిన రొట్టెలు కావు.

**మరి పస్కా రొట్టె ఎక్కడుందంటారా?**

1. మత్తయి 26:6 పస్కా రొట్టె
2. మార్కు 14:22 పస్కా రొట్టె
3. లూకా 22:19 పస్కా రొట్టె
4. యోహాను 13:26 పస్కా రొట్టె
5. 1కొరింథీ 11:23 పస్కా రొట్టె

ఈ పస్కా రొట్టె యషువ మెస్సీయ శరీరమునకు సాదృశ్యం. ద్రాక్షారసం ఆయన రక్తానికి సాదృశ్యం. పాద ప్రక్షాళన ఉంది. ఈ పస్కా రొట్టె తినుటకు ముందుగా ఒకరి పాదములను ఒకరు కడుగుకోవలసినదిగా మెస్సీయ ఆజ్ఞాపించాడు. యోహాను 13:14,15. ఒకరి పాదములు ఒకరు కడుగుట అనే అలవాటు క్రైస్తవ సంఘాలలో మచ్చుకైనా కనబడదు. అంటే మెస్సీయ మాటకు అసలు విలువ లేదన్నమాట. ఇంటింటా రొట్టె విరిచారని ఒకడు, ఆదివారం రొట్టె అని మరొకడు, ఎవడి యిష్టం వచ్చిన రీతిలో వాడు ఈ పస్కాను మరుగు చేసి నాటకాలు ఆడుతున్నారు. వాక్యమును సరిగా విభజించలేని దొంగబోధకులు పాస్టర్లుగా చలామణి అవ్వుతూ క్రైస్తవులనందరినీ మోసంలో ముంచివేసారు. క్రైస్తవ మతశాఖల్లో అనేకమంది ఆరితేరిన అబద్ధబోధకులు ముఖ్యంగా క్రీస్తు సంఘమనే మతశాఖవారు, హెబ్రోన్ గ్రూపువారు, మరియూ మరికొంతమంది మతశాఖలవారు అ॥కార్య 20:7 వచనం తీసుకొని విశ్వాసులను తప్పుదారి పట్టించారు. అసలీ వచనం కొన్ని ఇంగ్లీషు బైబిళ్ళలో ఏమని ఉందో పరిశీలించండి. శనివారం రాత్రి అని ఉంది, కొన్ని ఇంగ్లీషు బైబిళ్ళలో ఆదివారమున మేము రొట్టె విరచుటకు కూడినప్పుడు అని ఉంది. ఇంతకీ ఇలా రెండు విధాలుగా వ్రాయబడినదానిని మనం అర్థం చేసుకోవడం ఎలా అంటే: అనేకమైన బైబిలు తర్జుమాలలో ఈ వాక్యము అపోస్తలులు సబ్బాతు దినమున, సబ్బాతు జరిగిపోయిన సాయంత్రమున అనగా శనివారము రాత్రి కూడుకున్నట్లు తెలియపర్చుచున్నది.

**<u>అ॥కార్య 20:7 అనేకమైన తర్జుమాలలో:</u>**

**1. దిన్యూ ఇంగ్లిష్ బైబిలు:** "శనివారము రాత్రి మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు సౌలు మరునాడు వెళ్లనైయుండి...."

**2. కాంకార్డైడ్ వెర్షన్:** "సబ్బాతు దినములలో ఒక దినమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు...."

**3. ది న్యూటెస్టమెంట్ బై విల్లియం బార్క్లే:** "శనివారము సాయంత్రమున మేము భోజనము చేయుటకు కూడినప్పుడు...."

**4. గుడ్‌న్యూస్ ఫర్ మోడరన్ మేన్:** "శనివారము సాయంత్రమున మేము సహవాస భోజనమునకు కూడినప్పుడు...."

**5. డయాగ్లాట్: (ఒక ఇంటర్ లైనర్ ట్రాన్స్‌లేషన్ బై బెన్ విల్సన్)** "సబ్బాతులలో మొదటన, మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు...."

**6. ది కింగ్‌డమ్ ఇంటర్‌లైనర్ ట్రాన్స్‌లేషన్ ఆఫ్ ది గ్రీక్ స్క్రిప్చర్స్:** "సబ్బాతులలో ఒక సబ్బాతున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు..."

**7. న్యూ ఇంటర్‌నేషనల్ వెర్షన్ ఇంటర్‌లైనర్ గ్రీకు/ ఇంగ్లిష్ న్యూటెస్టమెంట్:** "సబ్బాతులలో ఒక సబ్బాతున మేము కూడినప్పుడు...."

**8. ది ఇంటర్ లైనర్ హీబ్రూ/గ్రీకు ఇంగ్లీష్‌బైబిలు:** "సబ్బాతులలో ఒక సబ్బాతున మేము రొట్టెవిరుచుటకు కూడినప్పుడు........."

**9.ది జూయిష్ న్యూ టెస్ట్‌మెంట్:** "శనివారము రాత్రి మేము రొట్టెవిరుచుటకు కూడినప్పుడు......."

**10. ఫెర్రర్ ఫెంటన్ వెర్షన్:** "సబ్బాతులలో మొదటన మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు....."

**11. నోగ్రేటర్ లవ బై రుచుంగా పొడైట్:** "శనివారము సాయంత్రమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు...."

**12. హెూలీబైబిల్ ఈజీ టు రీడ్ వెర్షన్ బై డబ్ల్యూ.బి.టి.సి:** "శనివారమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు..."

**13. ది న్యూటెస్ట్‌మెంట్ ఇన ది లాంగ్వేజ్ టుడే: బై విలియం ఎఫ్. బెక్.** "శనివారమున మేము భోజనము చేయుటకు కూడినప్పుడు...."

యూదుల కాలమాన ప్రకారం ఆదివారం అంటే శనివారం సాయంకాలం నుండి., సూర్యాస్తమయము నుండి ప్రారంభమవుతుంది. ఈ క్రింది చార్టు పరిశీలించండి.

| శనివారం సాయంకాలం (ఆదివారం మొదలు) | ఆదివారం పగలు |
|---|---|
| - సౌలు రొట్టె విరుచుట అంటే ఆహారము తినుట<br>- అర్ధరాత్రి వరకూ ప్రసంగించుట<br>- మేడ గదిలో అనేక దీపములుండుట<br>- ఐతుకు మూడవ అంతస్తు నుండి పడిపోవుట<br>- సౌలు క్రిందికి వెళ్ళి అతనిని పైకి తెచ్చుట<br>- మరళా రొట్టె విరిచి అంటే ఆహారము తినుట<br>- తెల్లవారు వరకూ విస్తారముగా సంతోషించుట | - సౌలు తెల్లవారిన తర్వాత బయలుదేరుట<br>- సహెూదరులను అస్సులో కలుసుకొనుట<br>- ఓడ ఎక్కి మితులేనేకు వెళ్ళుట<br><br>**గమనిక:**<br>సౌలు ఆదివారం పగలు ఎక్కడ విరిచాడు రొట్టె? ఎక్కడ చేసాడు ఆదివారం ఆరాధన? |
| ఆ ది వా ర ం | |

అందువలనే శనివారం రాత్రి అని, ఆదివారం అని వ్రాయబడింది. దీని గ్రహింపులేని అబద్ధబోధకులు, వాక్యమెరుగని అమాయక విశ్వాసులను అడ్డంగా మోసం చేస్తూ వారిని నరకానికి పంపిస్తున్నారు. అయోగ్యంగా తింటున్నారు, త్రాగుతున్నారు గనుకనే అనేకులైన క్రైస్తవులు బలహీనులు, రోగులుగా జీవిస్తున్నారు. విశ్వాసులారా! నేడైనా ఈ సత్యమును మీరు గ్రహించి దుర్బోధకుల వారం వారం రొట్టె-ద్రాక్షారసం కార్యక్రమం నుండి బయటకు రండి. వాక్యంలో అజ్ఞానులుగా ఉండక జ్ఞానము కలిగి జీవించండి. మెస్సీయను నమ్మిన యూదులు వ్రాసుకున్న క్రొత్తనిబంధనలో ఈ వాక్యం ఎలా ఉందో మీరే చూడండి.

**Acts 20:7** And on Yom Rishon, when we met for tish (*it was Motzoei Shabbos when there was a Melaveh Malkeh communal meal*), Rav Sha'ul was saying a shiur to them, since he would have to depart early the next day and washaving to extend the message until chatzot halailah ***-Orthodox Jewish Bible***

పస్కా యొక్క విలువ తెలియని క్రైస్తవులు పస్కా ఆచరించువారిని విమర్శించుట తగునా?

**"పస్కా" ఆచరించకపోతే :**

1. ఆయన సమాజంలో నుండి కొట్టివేయబడతారు. సంఖ్యా 15:30,31
2. ఆయనతో పాలుపంపులు ఉండవు. యోహాను 13:4-9
3. తప్పక హాజరు అవ్వవలసిన ఆజ్ఞ. ద్వితీ 16:16
4. సాకులకు, సంశయాలకు క్షమాపణలేనిది హెబ్రీ 10:26,27
5. నిత్యజీవము ఉండదు, అంత్యదినమున జీవమునకు లేపబడరు. యోహాను 6:54
6. ఆజ్ఞాతిక్రమము క్షమించరానిది యోహాను 13:
7. అన్ని సమాజములు ఆచరించవలసినదే. 1కొరింథీ 4:17, 7:17, 14:33, 2కొరింథీ 11:28

గనుక ప్రియ సహెూదరుడా! ప్రియ సహెూదరీ! పస్కాలో పాలుపొందండి. పస్కా ఈ సం॥ము ఏప్రిల్....రాత్రికి వచ్చినది. గనుక మీరంతా వచ్చి పస్కాలో పాలుపంపులు పొందవలసినదిగా ప్రేమపూర్వకముగా ఆహ్వానించుచున్నాము.

పస్కాకు వచ్చువారు అందరూ తెల్లని వస్త్రములు ధరించవలెను. పరలోక సైన్యసమూహము (ప్రకటన 19:14) తెల్లని వస్త్రములు ధరించినవారై యున్నారు. ఎల్లప్పుడు తెల్లని వస్త్రములు ధరించుకొనుమని ప్రసంగి 9:8 ఋజువుచేయుచున్నది. తెల్లని వస్త్రములు పరిశుద్ధతకు సాదృశ్యము గనుక పరిశుద్ధుల పండుగలలో అందరూ ఆ క్రమమును పాటించవలెను. దూరమునుండి వచ్చువారు ముందుగా మాకు తెలియపర్చవలెను. బాప్తీస్మము పొందువారు .ముందుగా రావలసి ఉంటుంది. అందరూ సమాజక్షేమాభివృద్ధి కొరకు మాతో సహకరించగలరని ఆశిస్తున్నాము.

# ఆది అపోస్తలులలకు యేసు క్రీస్తు నామము తెలుసా?

**మీరు ఋజువు చేయగలిగితే పదివేల రూపాయలు బహుమానం.**

ప్రియ సహెూదరుడా! సహెూదరీ!

"నేను రైలు ఎక్కి అమెరికా వెళ్ళి వచ్చాను" అని ఎవరైనా మనతో అంటే అది ఎంత నమ్మశక్యము కానిదో మనం చాలా తేలికగా గుర్తిస్తాము. కాని అపోస్తలులు "యేసునామము"న బాప్తీస్మములు ఇచ్చినారని గాని, "యేసునామము"న దయ్యములను వెళ్ళగొట్టి, అద్భుతములు చేసారని గాని అబద్ధ బోధకులు మనతో చెప్తుంటే మనం వారి మోసమును గుర్తించకపోవడం చాలా విచారకరం.

అపోస్తలులకి తెలుగు భాష తెలుసా? అపోస్తలుల కాలంలో ఇశ్రాయేలు దేశంలోని యరూషలేములో తెలుగు బైబిలు ఉన్నదా? అసలు క్రొత్తనిబంధన ఎప్పుడు వ్రాయబడినది? ఏ భాషలో దానిని అపోస్తలులు వ్రాసారు అనునది సత్యాన్వేషులు తెలుసుకోవాలి. క్రొత్తనిబంధన హెబ్రీ భాషలో మొదట వ్రాయబడినది. మెస్సీయ చనిపోయాక ఎ.డి 30 నుండి ఎ.డి 95 వరకూ క్రొత్తనిబంధన పుస్తకములు వ్రాయబడుచునేయున్నవి. ఇశ్రాయేలు దేశంలో హెబ్రీ మాట్లాడు యూదుల మధ్య పుట్టిన యూదులరాజైన యషువ మెస్సీయ, మరియూ ఆయన శిష్యులు "ధర్మశాస్త్రము-ప్రవక్తల వచనములు" మాత్రమే ప్రామాణిక గ్రంథంగా తీసుకుని బోధలు చేసారు. అప్పటికి క్రొత్తనిబంధన గ్రంథము వ్రాయబడలేదు.

అపోస్తలులు చనిపోయాక అబద్ధ బోధకులు తయారయ్యి క్రొత్తనిబంధన గ్రంథమును గ్రీకులో వ్రాసారని చెపుతూ "యషువ మెస్సీయ" అను ఆయన హెబ్రీ పేరును "ఈసోస్ క్రిస్టోస్" గా మార్చి రక్షణ నామమును (అ॥కార్య 4:12) పెడదారి పట్టించారు. యషువ మెస్సీయ తన నోటితో హెబ్రీ భాషలో చెప్పిన తన పేరు ఏ బైబిలు తర్జుమాలలోను లేకుండా చేసారు (అ॥కార్య 26:14,15) తరువాత గ్రీకునుండి అనేక భాషల్లోకి బైబిలును అనువదించి రకరకాలుగా ఆయన పేరును మార్చివేసారు. గ్రీకునుండి ఇంగ్లీషుకు తర్జుమాచేస్తూ "జీసస్ క్రైస్ట్" గా మార్చారు.

భారతదేశమునకు వ్యాపారరీత్యా వచ్చిన బ్రిటీష్‌వారు ఇంగ్లీషు బైబిలును తెలుగులోకి తర్జుమాచేస్తూ యేసుక్రీస్తుగా మార్చారు. విలియంకేరి అనే ఆంగ్లేయుడు తెలుగు బ్రాహ్మణ పండితుల ద్వారా "యేసుక్రీస్తు"గా ఇంగ్లీషులో ఉన్న "జీసస్ క్రైస్ట్"ను తర్జుమా చేయించాడు. తెలుగు బైబిలు తెలుగు వాళ్ళచేతికి వచ్చింది. తెలుగు బైబిలు తెలుగు వాళ్ళచేతికి వచ్చేవరకూ యేసుక్రీస్తు అనే పేరు ఎవరికీ తెలియదు అనేది నగ్నసత్యం.

యేసుక్రీస్తు అనే తెలుగుపేరు ఇంగ్లీషులో జీసస్ క్రైస్ట్‌గా ఉంది. జీసస్ క్రైస్ట్ అనే ఇంగ్లీషు పేరు గ్రీకులో ఈసస్ క్రిస్టోస్‌గా ఉంది. ఈసస్ క్రిస్టోస్ అనే గ్రీకు పేరు హెబ్రీలో యషువ మెస్సీయగా ఉంది. గనుక ఆది అపోస్తలులు ఇశ్రాయేలు దేశంలో ఆయనను యషువ మెస్సీయ అని పిలిచారు అని మనకు స్పష్టం అవుతుంది. గనుక ఆది అపోస్తలులకు యేసు క్రీస్తు అనే నామం తెలియదు. అది తర్జుమాదారుల కల్పన గనుక ఆ నామంలో ఎవరికీ రక్షణ లేదు, ఉండదు. గనుక యేసు నామంలో బాప్తీస్మం పొందిన మీకు గాని, మీ బోధకులకు గాని రక్షణ లేదు. మాది ఆది అపోస్తలులబోధ, మాది ఆది అపోస్తలుల సమాజం (సత్యసువార్త సమాజం) అంటూ యేసుక్రీస్తు నామంలో బాప్తీస్మములు ఇస్తూ యేసు నామమును ప్రకటించువారు అబద్ధ బోధకులై యున్నారు. వీరు దొంగ అపోస్తలులును మోసగాండ్రైన పనివారైయున్నారు (2కొరింథీ 11:13-15) గనుక ఇట్టి మోసగాండ్రనుండి వేరై మారుమనస్సు పొంది, మీ రక్షణ నిమిత్తమై ఆది అపోస్తలుల బోధయైన యషువ మెస్సీయ నామమున బాప్తీస్మము పొంది సత్యమైన మార్గములో పయనించి పరలోకరాజ్యవారసులుకండి.

యేసునామపు అబద్ధబోధకులు బ్రన్‌హామ్‌ని అడ్డుపెట్టుకుని చేసే మోసం కూడా మీరే చూడండి. బ్రన్‌హామ్ ఎక్కడ ఆది అపోస్తలుల బోధ చేసాడో మీరే చెప్పండి.

| అపోస్తలుడైన సౌలు | అబద్ధ బోధకుడైన బ్రన్‌హామ్ |
|---|---|
| 1. యషువ మెస్సీయ నామమున బాప్తీస్మము ఇచ్చెను అ॥కార్య 19:3-5 | 1. జీసస్ క్రైస్ట్ నామంలో బాప్తీస్మం ఇచ్చాడు |
| 2. సబ్బాతును పాటించాడు అ॥కార్య 17:2 | 2. ఆదివారం ఆరాధన చేసాడు |
| 3. యషువ మెస్సీయ నామమున దయ్యములను వెళ్ళగొట్టాడు అ॥కార్య 16:18 | 3. జీసస్ క్రైస్ట్ నామములో అద్భుతాలు చేసాడు (ద్వితీ 13:1-11) |
| 4. పస్కా పెంతెకోసు, పర్ణశాలల పండుగలు ఆచరించాడు అ॥కార్య 18:21, 20:6,16 | 4. ఇవి ఈయనగారికి అసలు తెలియనే తెలియవు. ఆచరించిన దాఖలాలులేవు |
| 5. పస్కా రోజునే యషువ మెస్సీయ రాత్రి భోజనం చేసాడు 1కొరింథీ 11:23-31 | 5. ఎప్పుడుబడితే అప్పుడు రొట్టె ద్రాక్షారసం తీసుకునేవాడు |
| 6. పరిశుద్ధ నామములో పత్రికలు వ్రాసాడు (క్రొత్తనిబంధన) | 6. అపరిశుద్ధ నామంలో ఇతని పుస్తకములు ప్రింట్ చేయబడుచున్నవి. |
| 7. అన్ని సంఘకాలములలో ఈయన పత్రికలే చదవబడుచున్నవి | 7. ఈ తరములో కొంతమంది పిచ్చివాళ్ళకు తప్ప గతించిన తరములలో ఇతని పత్రికలు లేవు |
| 8. హతసాక్షిగా చనిపోయెను | 8. కారు ప్రమాదంలో చనిపోయెను. |

**గనుక ప్రియ పాఠకులారా! బ్రన్‌హామ్ పుస్తకాలను పరిచయం చేస్తూ, బ్రన్‌హామ్ బోధలు చేస్తూ మిమ్మును మోసగించుచున్న యేసునామం వారు సాతాను సేవకులై యున్నారు.**

**మేము వ్రాసిన ఈ విషయములు సత్యము కాదని వాక్య విషయములో రోషం గలవారెవరైనా వుంటే, ముఖ్యంగా యేసునామంవారు గాని, బ్రన్‌హామ్ గ్రూపువారు గాని, సత్యసువార్త సమాజములని పేరు పెట్టుకున్నవారు గాని, మరెవరైనా నిరూపించగలిగితే రూ. 10,000/- (అక్షరాలా పదివేల రూపాయలు) బహుమతి ఇస్తాం. నిరూపించండి. మీరు చెప్పేది సత్యమైతే మమ్ములను వాక్యం ద్వారా ఓడించండి.**

# మనుష్యులకు రోగాలు ఎందుకు వస్తాయి?

రోగము అనేది మానవుడు చేసిన పాపమునకు ఎలోహీం పంపిన శాపము ద్వితీ 28:15,21-27,35,59-61. పాపం చేసిన వారిని మంచం ఎక్కించి ఎలోహీం శిక్షిస్తున్నాడు. యోబు 33:19-21, ప్రకటన 2:21-23. ఎలోహీం మార్గమునకు వ్యతిరేకంగా జీవిస్తూ, ఎలోహీం మీద తిరుగుబాటు చేయుచున్నవారికి శిక్షకలుగుటకై ఎలోహీం రోగములను పంపిస్తున్నాడు. క్షయరోగం, తాపజ్వరం, మూలవ్యాధి, కుష్టు, గజ్జి, పుండ్లు(కేన్సర్, అల్సర్) రహస్య స్థానములలో గడ్డలు, కడుపు జబ్బులు, గుండె జబ్బులు, బలహీనత, రక్తహీనత, శరీరంలోని సమస్త దీర్ఘకాలిక, ఆశ్చర్యకరమైన తెగుళ్ళు మొ॥నవి ఎలోహీం మానవులకు శిక్షగా పంపిస్తున్నాడు. చదవండి రిఫరెన్సులు: కీర్తనలు 38:1-11, 2రాజులు 5:27, 1సమూ 5:6,9, 2దిన 16:12,21:14-19, 24:24,25, 26:19-21, 1కొరింథీ 11:30. ఎలోహీం వాక్యమును కలిపి చెరుపుతున్నారు. గనుక బోధకులు తెగుళ్ళతో మొత్తబడుచున్నారు, ప్రకటన 22:18

సాతాను ద్వారా వచ్చెడి రోగములు వేరు. పాపం ద్వారా తెచ్చుకున్న రోగములు వేరు ఎలోహీం మహిమార్థమై వచ్చెడి రోగములు వేరు. సహజంగా ఏదైనా రోగం వస్తే "సాతాను శోధించేస్తుంది. బైబిల్లో భక్తులే రోగాలతో బాధపడ్డారు. మనమెంత?" అని సమర్థించుకుంటారేగానీ, నడిచే నడతలను బట్టి, చేసే పాపాలనుబట్టి ఎలోహీం రోగాలతో శిక్షిస్తూ, గాయములతో బాధపరుస్తూ భారమైన తన హస్తముతో మొత్తుతున్నాడని మాత్రం గ్రహించుటలేదు. ఏడు వారాలు ప్రార్థనలకి, స్వస్థపరిచేస్తాము అని ప్రగల్భాలు పలికే సోదెగాళ్ళ దగ్గరకి పరుగెడుతున్నారే గాని, పాపములు వదిలి మెస్సీయనొద్దకు వచ్చి ఆత్మీయ, శారీరక రోగములు విషయమై స్వస్థబడుటకు ఇష్టపడుటలేదు. అయ్యో అట్టి వారికి శ్రమ.

నిన్ను స్వస్థపరచు యావెను నేనే (నిర్గమ 15:26) అనిన సృష్టికర్త యొద్దకు రండి. సర్వాధికారియైన యషువ మెస్సీయను నీ స్వరక్షకునిగా అంగీకరించి స్వస్థత నొందుము. విశ్వాస సహితమైన ప్రార్థన ద్వారా స్వస్థత నొందుము. నీ విశ్వాసమే, నీ నమ్మకమే నిన్ను స్వస్థపరచుననిన మెస్సీయ మాటను నమ్మి స్వస్థత నొందుము. మత్తయి 8:13, 9:22,28,29.

# వాక్యంతో సరిదిద్దుకుంటావా? లేక సాతాను ఆత్మతో సమర్థించుకుంటావా?

బ్రదర్. ఐజక్ & కుసుమ

పరమతండ్రియొక్క వాక్యము మనుష్యులను సరిదిద్దుతూ ఉంటుంది. తెలియక అజ్ఞానములో మనం వెళ్ళిపోతున్నప్పుడు అది మనలను హెచ్చరిస్తూ సరిదిద్దుతూ ఉంటుంది. పరమతండ్రి ఆత్మ కలిగిన వారు వెంటనే పరిశుద్ధాత్మకు లోబడి సరిదిద్దుకుంటారు మూర్ఖులైతే దానిని పట్టించుకోరు. అయినా దిద్దుబాటు మనుష్యులకు చాలా బాధాకరంగా ఉంటుంది హెబ్రీ 12:11, ఎందరో భక్తులు వారు అనుకున్నదే లేక నమ్మినదే సత్యమని భ్రమించి దానిని ఇతరులపై రుద్దడానికి ఎంతో ప్రయాసపడుతూఉంటారు. ఎదుటి వారు చెప్పినది కూడా విని మన లోపం ఏమిటో తెల్సుకొనుట అనునది మంచి భక్తులు చేసే పని. వాక్యం కూడా ఏమి చెప్తుంది అంటే: పూర్ణమైనది వచ్చినప్పుడు పూర్ణము కానిది నిరర్థకమగును. 1కొరింథీ 13:10

గమానియేలు (యూదయ మతశాఖ బోధకుడు) వద్ద నేర్చుకొనిన సౌలు, యషువను మెస్సీయగా అంగీకరించలేక చాలాకాలం సందిగ్ధంలో పడిపోయాడు. తను నమ్మినదే సత్యమనుకున్నాడు. అందుకే ఇతరులను (సత్యసంబంధులను) హింసించేవాడు. తన డినామినేషన్/మిషన్ కొరకు ప్రయాసపడుతూ నాయకులతో కలిసి సత్యసంబంధులను (యషువయే మెస్సీయ అని నమ్మిన యూదులను) బంధిస్తూ, హింసిస్తూ ఉండెడివాడు. తోరా (ధర్మశాస్త్రం) మాత్రమే పరమతండ్రి ఇచ్చినదని, మిగతా విషయాలు పరమతండ్రివి కావని భ్రమించాడు. ఆ మూర్ఖత్వంలోను ఆ మూఢత్వంలోనూ చాలా కాలం గడిపిన సౌలుకు పరమతండ్రి ప్రత్యక్షత అనుగ్రహించాడు. ఆ దెబ్బతో తన బోధ అంతా మార్చుకోవలసి వచ్చింది. తను దేనినైతే అసహ్యించుకున్నాడో దానినే బోధించవలసివచ్చింది. దేనినైతే నాశనం చేయడానికి ప్రయాసపడ్డాడో దానినే తిరిగి కట్టవలసిన ప్రధానమైన భారం ఆయనపై మోపబడింది. తను నేర్చుకున్నదీ, తనకు బోధ నేర్పిన వారు తనను నడిపిస్తున్న కమిటీవారు/సంస్థవారు అజ్ఞానులు గుడ్డివారని గ్రహించాడు. సౌలు యొక్క మనో నేత్రములు తెరువబడ్డాయి. అతని నాయకులందరూ తప్పుడు బోధకులని గ్రహించాడు. వెంటనే తన తప్పు తెలుసుకొని వాక్యంతో సరిదిద్దుకోవడం ప్రారంభించాడు. యషువ మెస్సీయ సౌలును, సౌలా, సౌలా అనే పిలిచాడు (అ॥కార్య 9:4) సౌలు పౌలుగా మారాడు అనేది తప్పుడు వ్యాఖ్యానము.

సౌలు అనేది హెబ్రీ పదము
పౌలూస్ అనేది గ్రీకు పదము
పాల్ అనేది ఇంగ్లీషు పదము

పౌలు అనేది వీటినుండి వచ్చిన సంకర పదము. ఖచ్చితంగా చెప్పాలంటే ఆయన పేరు సౌలు (పౌలు కాదు). అటులనే

కేఫా అనేది హెబ్రీ పదము
పెట్రోస్ అనేది గ్రీకు పదము
పీటర్ అనేది ఇంగ్లీషు పదము

పేతురు అనేది వీటినుండి వచ్చిన సంకర పదము. ఖచ్చితంగా చెప్పాలంటే పేతురు గాని ఒరిజినల్ పేరు కేఫా (పేతురు కాదు). ఇవి బైబిల్ సొసైటీ వారు తర్జుమాలలో చేసిన పొరపాట్లు, తప్పులు. అందుకే మీరంతా ఒరిజినల్ బైబిలుకి వెళ్ళి చదవాలి. అప్పుడు మీకు అర్థం అవుతుంది.

యషువ మెస్సీయ ద్వారా అంటే డైరక్ట్‌గా పరమతండ్రి ద్వారా సత్యమును గ్రహించిన సౌలుకు ఇదివరకు బోధనేర్పిన భక్తులందరూ శత్రువులై చంపడానికి వెనుకాడలేదు (అ॥కార్య 9:19-30) డినామినేషన్/మిషన్ బోధ, బోధకులు అలా ఉంటారు. వాళ్ళకి పరమతండ్రితో సంబంధం ఉండదు కాని పరమతండ్రి భక్తుల్లా నటిస్తూఉంటారు. ఇది పరమతండ్రి మందిరము అని అంటుంటారు కాని వాస్తవంగా అది పరమతండ్రి మందిరము కాదు. అది వాళ్ళ స్వంత మందిరమే (యిర్మీయా 7:4) అక్కడ వాళ్ళ అధికారమే గాని పరమతండ్రి అధికారం ఉండదు. అందుకే పరమతండ్రి ఆ మందిరాలను వదిలి బయట నిలుచుండి తలుపు తట్టుచున్నాడు.( ) ఇది సత్యాన్వేషులు మాత్రమే గ్రహిస్తారు. డినామినేషన్/మిషన్ విశ్వాసులకు ఇది అర్థం కాదు.

అపోస్తలుడైన పౌలు అని మనం అంటుంటాము కాని వాస్తవంగా చెప్పాలంటే:
ష్లియాక్ అనే హెబ్రీపదమునకు పంపబడినవాడు అని అర్థం
అపోస్టలోస్ అనేది గ్రీకు పదము
అపోస్టల్ అనేది ఇంగ్లీషు పదము

అపోస్తలుడు అనునది వీటినుండి ఏర్పడిన సంకరనామము. ష్లియాక్ సౌల్ అనేమాట ఒరిజినల్ హెబ్రీ ప్రతులలో ఉంది. చూసారా! వాస్తవము ఎంత చేదుగా/కఠినముగా ఉంటుందో?

యషువ మెస్సీయ సౌలును యూదయ డినామినేషన్/మిషన్ నుండి బయటకు తీసుకువచ్చాడు ఇప్పుడు సౌలు వాళ్ళకి వ్యతిరేకంగా బోధిస్తున్నాడు, వాళ్ళ మధ్య బోధిస్తున్నాడు, వాళ్ళ సమాజమందిరాలలోనే బోధిస్తున్నాడు. సౌలు బోధతో వాళ్ళు తప్పుతో నడిపిస్తున్న సమాజాలు ముక్కముక్కలైపోతున్నాయి. అనేకమంది యూదుల సమాజమందిరములలో నుండి బయటకు వచ్చి సత్యమును గ్రహిస్తున్నారు. యషువను మెస్సీయగా నమ్ముచూ రక్షణను కొనసాగించుకుంటున్నారు. వాళ్ళ బోధలను, బోధకులను వదిలి సత్యమును వెంబడించుచున్నారు. ఇది వారికి చాలా బాధాకరంగా ఉంది. నేడు మనమధ్య ఉన్న క్రైస్తవ డినామినేషన్/మిషన్ బోధకుల బాధ కూడా ఇదే: అందుకే కట్లు కట్టుకుంటున్నారు. యోహాను 9:22, 12:42, సంఘకట్లు, కులకట్లు, మతకట్లు, మొ॥గు కట్లు కట్టుకుంటున్నారు. యెషయా 8:9-13., సత్యసంబంధులు ఎవరూ మతశాఖల కట్లకు భయపడరు. మతశాఖనాయకులు కట్లు కడుతూ ఉంటారని వాక్యం చెపుతుంది: దుర్మార్గులు (బోధకులు) కట్టిన కట్లు (యెషయా 58:6) విడిపించుట పరమతండ్రికి యిష్టమైన ఉపవాసము. - మా సంఘంలో లేక మా సహవాసంలో లేకపోతే మీ పిల్లలకు పెళ్ళిళ్ళు అవ్వవని, మాతో మెంబర్‌షిప్ లేకపోతే స్మశానంలో స్థలమివ్వమని, మొ॥గు రీతిగా విశ్వాసులను బెదిరిస్తూ బోధకులు మోసం చేస్తున్నారు. వారు భయపెట్టుచున్న విధానాన్ని బట్టి సత్యమెరిగిన విశ్వాసులు సహితం బహిరంగంగా రాలేక అలా బంధకాలలో ఉండిపోతున్నారు. యోహాను 9:18-23, 12:42,43. సువార్త నిమిత్తం శ్రమలు వస్తాయి, విశ్వాసులను సహితం బోధకులు బాధిస్తూ ఉంటారు. ఇవన్నీ యషువ మెస్సీయ, ఆయన శిష్యుల కాలంలోనూ జరిగినవే అ॥కార్య 17:5-9.

సౌలు తన యూదయ బోధను మార్చుకున్నాడు. సత్యమును గ్రహించి పరమతండ్రి కోసం ఒంటరిగా కూడా నిలబడ్డాడు 2తిమోతి 4:15-18. లేఖనముల యందు ప్రవీణుడు, విద్వాంసుడునైన అపొల్లో సహితము తన బోధను మార్చుకున్నాడు. అనేకమైన విషయములు సవరించుకున్నాడు. అ॥కార్య 18:24-28. జ్ఞానం కలిగిన విశ్వాసులు సహితం ఒకప్పుడు సత్యము అనుకున్నది తప్పు అని లేఖనముల ద్వారా ఋజువు అయ్యినప్పుడు, దానిని వారు మార్చుకున్నారు. ఆ మార్గం వదిలి సత్యమైన మార్గంలోకి వచ్చారు. అ॥కార్య 13:12,43,48, 14:1,4,21,27, 16:14,15,30-34, 17:4,12,34, 18:8, 19:6

దేశాలను ఏలిన రాజులు సహితం కొన్ని కొన్నిసార్లు పరమతండ్రికి వ్యతిరేకంగా, మూర్ఖత్వంగా ప్రవర్తించినా, సత్యాన్ని గ్రహించిన తరువాత వారి శాసనాలనే మార్చుకున్నారు. వారుకూడా మారిపోయారు: దానియేలు 3:26-30, 6:25-27, ఆఖరికి క్యారెక్టర్‌లెస్ స్త్రీలు సహితం సత్యాన్ని గ్రహించి తమ పద్ధతులు మార్చుకున్నారు. యెహోషువ 2:9-13, యోహాను 4:7-26.,

క్రైస్తవ బోధకులు గాని, క్రైస్తవ విశ్వాసులు గాని, సంస్థలు నడిపేవారుగాని, రేడియో, టి.వి బోధకులు గాని తప్పు అని తెలుసుకొని కూడా ఆ తప్పులోనే జీవించడానికి ఇష్టపడుతున్నారు. పరిపూర్ణమైన వాక్యం వారివద్దకు వస్తున్నా, అపరిపూర్ణంగానే జీవిస్తాము అని అంటున్నారు.

ఒక పెద్ద బోధకుడు ప్రైజ్ ది లార్డ్ బ్రదర్ అన్నాడు. షలోం బ్రదర్ అని నేనన్నాను. షలోం ఏమిటి? అని చాలా బాధపడిపోతూ నేనేదో చాలా తప్పు చేస్తున్నట్లుగా మాట్లాడాడు. షలోం అంటే మీకు సమాధానము కలుగును గాక అని అర్థం. యషువ మెస్సీయ అటులనే పలకరించమని చెప్పాడు. మీకు వివరం కావాలంటే లూకా 10:5,6, 24:36 చదవమన్నాను. అది హెబ్రీ పదం అన్నాడు. మరి తమరు చెప్పిన ప్రైజ్ ది లార్డ్ ఇంగ్లీషు పదం కదా? అలా చెప్పమని బైబిల్లో ఎక్కడుందో చూపించండి అన్నాను. దానికి ఆధారం లేదు. వాక్యంలో చూపించలేడు. మనం వాక్యంలో చూపించిన దానిని నమ్మలేడు, బయటకు చెప్పలేడు. ఈయనగారు ఒక రెవరెండ్. రెవరెండ్ అంటే పూజింపతగినవాడు. అంటే ఇన్‌డైరక్ట్‌గా దేవుడు అన్నమాట. రెవరెండ్ అనే ఈ పదం కీర్తనలు 111:9లో కేవలం పరమతండ్రికే ఉపయోగింపబడింది. "ఆయన నామము పరిశుద్ధమైనది పూజింపదగినది" ఇది మనుష్యుని నామము కాదు. పరమతండ్రి యొక్క నామము.

రెవరెండ్ .... అనే బదులు అదే తెలుగులో అనువదించి వ్రాస్తే పూజింపదగిన ..... అని అనాలి. ఇలా తెలుగులో ఆ పదాన్ని ఉచ్చరిస్తే వెంటనే వీళ్ళ రంగు బయటపడిపోతుందనే రెవ. అని షార్ట్‌కట్‌లో పిలిపించుకుంటారు. ఇది చాలా అభ్యంతరకరమైన సంగతి. మరి ఈ రెవరెండ్లు ఈ పదాన్ని వదిలేసి సహోదరులుగా పిలవబడతారా? తప్పు అని చెప్పినా వారు సరిదిద్దుకుంటారా? దిద్దుకోరు, దిద్దుబాటు చాలా బాధాకరం హెబ్రీ 12:11, బైబిల్లో మెస్సీయ శిష్యులు ఎవరూ రెవరెండ్స్‌గా పిలవబడలేదు. అటులనే బైబిల్లో మెస్సీయ శిష్యులు ఎవరూ ఎవరికీ బిరుదులు పెట్టి సత్కరించలేదు. ఆఖరికి ఎవరైనా బిరుదులు పెట్టి సత్కరించినా, వారు ఆ బిరుదులను వారి పేర్లముందు తగిలించుకొని ఊరేగలేదు. అ॥కార్య 14:11-18. బర్నబాకు ద్యుపతి అని, సౌలుకు హెర్మే అని పేర్లుపెట్టారు. అక్కడ ఏమి జరిగిందో, వారు వారిని ఏమన్నారో మీరే చదవండి. సత్కారాలకు పడి చచ్చే భక్తులకు ఈ వాక్యములు, మెస్సీయ శిష్యుల మాదిరి కనపడడం లేదా? పేర్ల ముందు బిరుదులు లేకపోతే ప్రసంగీకులు ప్రసంగాలు చేయలేకపోతున్నారు. వ్యక్తి పూజలకు, పొగడ్తలకు బాగా అలవాటు పడిపోయారు. అయ్యగారు-అమ్మగారు అని పిలిస్తేనే గాని సంతృప్తి ఉండడంలేదు. బైబిల్లో భక్తులంతా ఎంతో తగ్గించుకున్నారు. పొగడ్తలకు, బిరుదులకు చాలా దూరంగా ఉన్నారు

యషువ మెస్సీయను చూచి ఒక స్త్రీ ఆయనను పొగిడింది:

| | |
|---|---|
| అయితే ఆయన చెప్పిన సమాధానం చదవండి | లూకా 11:27,28., |
| బాప్తీస్మమిచ్చే యోహాను యొక్క తగ్గింపు చూడండి | మత్తయి 3:11 |
| పేతురు యొక్క తగ్గింపు చూడండి | అ॥కార్య 10:26 |
| బర్నబా-సౌలుల తగ్గింపు చూడండి | అ॥కార్య 14:15 |
| యావె దూతల తగ్గింపు చూడండి | ప్రకటన 22:8,9 |
| సౌలు యొక్క తగ్గింపు చూడండి | 1కొరింథీ 15:9 |

మరి నేటి బోధకులకెందుకు లేదు ఈ తగ్గింపు జీవితం? ఎందుకు వీరంతా అపోస్తలులమని, ప్రవక్తలమని, జయశాలులమని, బిషప్పులమని, రెవరెండ్లమని, ఆచార్యులమని, స్వస్థతావరముగల భక్తులమని, మొ॥గు మాటలతో హెచ్చరించుకుంటున్నారు? అందరూ మెస్సీయ శిష్యులవలె సహోదరులవలె ఎందుకు ఉండలేకపోతున్నారు?

- నేను సంస్థల్లో పనిచేసిన రోజుల్లో సంస్థానాధిపతిని చూసి నాతోటి సేవకులందరూ తెగ భయపడిపోతూ ఉండేవారు. తన యెదుట చేతులు కట్టుకొని నిలబడి ఉండేవారు. అయ్యగారు అయ్యగారు అని పిలుస్తూ మహా విధేయత చూపిస్తూ ఉండేవారు. నేనైతే తనను చాలా సింపుల్‌గా చూసేవాడిని. అది అతనికి ఇష్టముండేది కాదు. ఒకసారి నన్ను పిలిచి "నీవు ఇన్‌షర్ట్, షూ తీసేసి అందరి పాస్టర్లవలెనె ఉండాలి" అన్నాడు. అలాగే అన్నాను. నాపని నాదే: మొర్దెకైని చూసేసరికి హామానుకి ఏమయ్యిందో మీకు తెలుసు గదా! అటులనే దావీదును చూసేసరికి సౌలుకి ఏమివచ్చేదో అదీ తెలుసు గదా! ఇంకొకరోజు నన్ను పిలిచి "నీకు చెప్పిన విషయం ఏమి చేసావు?" అని అడిగాడు. చూడు, బ్రదర్ మీరు ఇన్‌షర్ట్, షూ తీసేస్తే తీసివెయ్యవచ్చేమో గాని, నేను మాత్రం తీసే ప్రసక్తే లేదు అన్నాను. అంతే అతనిలో సాతాను ఆత్మ/విషపుచూపు ఆత్మ దూరిపోయింది. సమయం కోసం ఎదురుచూసి ఉద్యోగం ఊడదీసాడు. దానికి నాతోనే జతపనివారిగా ఉన్నవారే చాలా సహాయపడ్డారు. పాస్టర్లు సంస్థానాధిపతుల మెప్పు పొందడానికి ఇతరులపై కొండెములు చెపుతూ ఉంటారు. అయ్యగారు-అమ్మగారు అంటూ వాళ్ళ కాళ్ళు పిసుగుతూ ఉంటారు. డబ్బుకోసం ఎంత నీచమైన పనికైనా దిగజారిపోతారు. అందుకే సత్యసంబంధులు వాళ్ళతో కలిసి ఉండలేరు. ఎవరైనా పచ్చగా ఉంటే చూసి ఓర్వలేరు. ఎవరైనా మంచిగా ప్రసంగాలు చేసి నీతిగా జీవిస్తూ ఉంటే వాళ్ళని చూసి తట్టుకోలేరు.

యషువ మెస్సీయను పట్టించడానికి యూదా ప్రయత్నించి **రాణువ వారు** వారిని తీసుకొచ్చినప్పుడు గెత్సెమనె తోటలో యషువ తన శిష్యులతో ఉన్నాడు. అందులో ఎవరు యషువ మెస్సీయ అనేది వారికి తెలియదు. ఎందుకంటె అక్కడ ఉన్న అందరూ ఒకే యూనిఫామ్‌లో ఉన్నారు. అందుకే ఇస్కరియెతు యూదా యషువ మెస్సీయను ముద్దు పెట్టుకొనే గుర్తు తెలియజెప్పి ఆయనను పట్టించాడు. యషువ మెస్సీయ + ఆయన శిష్యులు ఒకే రీతిగా ఉన్నారు. యషువ మెస్సీయ ఆయన శిష్యులను చూసి: మీరంతా నాకులా ఉండకూడదు, నాకు పాలేర్లుగా ఉండాలి అని అనలేదు. -నాయందు విశ్వాసముంచువారు నాకన్నా గొప్ప క్రియలు చేయును అని మెస్సీయ చెప్పాడు. ఆయనకు లేని అసూయ, ఆయనకు లేని ఆ తారతమ్యం ఆయన సేవచేస్తున్నామని చెప్పుకుంటూ సంస్థానాధిపతుల్లా జీవించే వీరికి ఎందుకు? ఆయన ఆత్మవేరు-వీళ్ళ ఆత్మ వేరు. అయ్యగారూ.....బిషప్పు అయ్యగారూ.. అంటేనే గాని వారి ఆత్మకు సంతోషం ఉండదు. ఇదంతా డినామినేషన్ అంటే డెమన్‌నేషన్ (దయ్యపు రాజ్యం). ఈ రాజ్యం వేరు - యషువ మెస్సీయ రాజ్యం వేరు. గనుకనే సత్యసంబంధులు సంస్థల్లో ఇమడలేరు. కూలికి బోధిస్తూ అబద్దపు మాటలు చెప్పలేరు. సంస్థలు నడిపేవారికి ఎవరికీ సత్యమైన వాక్యం తెలియదు. తెలిసినా దాని ప్రకారం వారు నడువలేరు.

ఇంకో సంస్థానాధిపతి దగ్గర పనిచేసాను. అక్కడా ఇదే తంతు. పాస్టర్లు కొండెములు చెప్పడం, చాడీలు మోయడం చేసారు. ఒకరోజు సంస్థానాధిపతికి-నాకూ ముఖాముఖి భేటీ ఏర్పాటు అయ్యింది. నేను ఆ సంస్థానాధిపతిని ఒకే ఒక్క ప్రశ్న అడిగాను : చూడండి బ్రదర్, నా దగ్గర ఒకే ఒక కుర్చీ ఉంది. మీరు-మెస్సీయగారు కలిసి నా వద్దకు వచ్చారనుకోండి, నా దగ్గర ఉన్న కుర్చీ ఎవరికి వెయ్యాలంటారు? మీకా? లేక మెస్సీయ గారికా? అని అడిగాను. ఖంగుతిన్న సంస్థానాధిపతి "మెస్సీయ గారికే వెయ్యాలి" అన్నాడు. అప్పుడు చెప్పాను: చూడండి .......గారూ "నా జీవితం వలన ఘనత, మహిమ మెస్సీయ గారికే చెందుతుంది గాని ఏ మానవమాత్రుడికీ చెందదు. నేను మెస్సీయ గారికి సేవకుడ్నే గాని మీకు కాదు" అన్నాను. అయితే మా సంస్థలో పనికిరావు అన్నాడు. మీ సంస్థ నాకు పనికి రాదు అని నేను అన్నాను. అలా ప్రతీది వదులుకుంటూ వచ్చాను. కాని చాలామంది మోసగాళ్ళను చూసాను. భక్తి ముసుగులో ఉన్న క్రూరమైన తోడేళ్ళను (బోధకులను) నమ్మక ద్రోహులను(పాస్టర్లను) విశ్వాసఘాతకులను (బంధువులను) చూసాను. అటులనే విశ్వాసుల్లో ఉన్న అన్ని రకముల విశ్వాసులను చూసాను. ఇవన్నీ చూసి నా మనసును, నా ఆత్మను మెస్సీయగారిపై కేంద్రీకరించుకున్నాను. అందుకే ఈనాడు ఎవరికీ తలవంచక ఖచ్చితమైన పరమతండ్రి సేవను చేయగలుగుతున్నాను. దాస్యపు ఆత్మను కలిగినవారు ఎన్నటికీ స్వతంత్రులు కాలేరు. ఇశ్రాయేలీయులను దాస్యమునకు అమ్మివేసినట్లు సంస్థల్లో పాస్టర్లను సంస్థానాధిపతులకు దాసులుగా పరమతండ్రి అమ్మివేసాడు. అందుకే వాళ్ళకి దాస్యపు ఆత్మ ఉంటుందే గాని దత్తపుత్రాత్మ ఉండదు. పిరికితనం గలఆత్మ ఉంటుందే గాని పరిశుద్ధాత్మ ఉండదు. అందుకే సంస్థానాధిపతులను చూసి వణుకుతూ అయ్యగారూ-అమ్మగారూ అని పొగుడుకుంటూ బ్రతుకుతారు. పరమతండ్రిని గూర్చిన ఆలోచన వీరికి ఉండదు. దాసత్వమును విధేయత అనుకుంటారు. సాతాను గాడ్ని దేవుడు అనుకుంటారు. దేవుడ్ని దయ్యం అనుకుంటారు. సంస్థానాధిపతులను వదిలి స్వతంత్రసేవకులను చూసాను. ఒక స్వతంత్రసేవకుడు ఎంతో సత్యవంతుడిలా నటిస్తూ అతని అధికారం క్రింద ఉంచుకోవాలని ప్రయత్నించాడు. అతను అందరినీ విమర్శించేవాడు గాని ఎవరికీ వాక్య ప్రకారం సమాధానం చెప్పలేకపోయేవాడు. ఒకరోజు ఏలూరు ప్రాంతంలో మీటింగ్స్‌కి వెళ్ళాము. అక్కడ ఉన్న క్రైస్తవ సంఘములను విమర్శించి బోధించాడు, రెండవ రాత్రి మీటింగుకు ఆ ఊరి క్రైస్తవులు కర్రలు వేసుకుని వచ్చారు. అంతే ఆయనకు, ఆయన ఆలోచనలకు రెండవరోజు ప్రసంగం రావడంలేదు. భయపడిపోయి ప్రార్థనలు చేయడం మొదలెట్టారు. ఈ రాత్రి ఎవరు మాట్లాడతారు? అని అడిగితే నాకు ప్రేరేపణ లేదు, నాకు ప్రేరేపణ లేదు అంటూ సాకులు చెప్పి తప్పించుకోవడం మొదలెట్టాడు. - యషువను కొట్టుటకు వారు రాళ్ళు ఎత్తిరి అనే అంశం తీసుకొని నేనే 2 1/2 గం॥లు మాట్లాడాను. కర్రలు వేసుకొని వచ్చిన క్రైస్తవులు సైలంట్‌గా వెళ్ళిపోయారు. ఆనాడు నన్ను చాలా పొగిడేసి, మెచ్చేసుకున్న స్వతంత్రసేవకులు, వాళ్ళ తప్పులను ఖండించడం మొదలెట్టేసరికి నన్ను ఒక సాతానుగా చిత్రీకరించుకుని సైడ్ అయ్యిపోయారు. ఎంతసేపూ ఎవరిద్వారానైనా మేలు కలుగుతుంటే సహవాసం చేస్తారు గాని కీడు (యోబు 2:10, వి॥వా 3:38) సహించలేరు. వాళ్ళకు వ్యతిరేకంగా గాని, వాళ్ళ సంస్థకు వ్యతిరేకంగా గాని మాట్లాడితే తట్టుకోలేరు. కుమిలి కుమిలి చచ్చిపోతూ ఉంటారు. సమాధానం లేకపోయినా సమాధానం ప్రకటించమంటారు. అబద్ధమును నిజంగా చెప్పమంటారు. అది నిజమైన యావె సేవకుడు ఎవడూ చేయలేడు (1రాజులు 22:13, సంఖ్యా 22:18) దిద్దుబాటు మనుష్యులకు చాలా బాధాకరంగా ఉంటుంది. ఎంతసేపూ వారి తప్పులను వాక్యంతో కవర్ చేసుకోవడానికి ట్రై చేస్తాను గాని దిద్దుకోవడానికి ఎవరూ ఇష్టపడరు. కాని దిద్దుకుంటే చాలా మంచిది.

రీసెంట్‌గా ఒక వ్యక్తి మాట్లాడుతూ: బ్రదర్, ఆయన నన్ను కఠినముగా శిక్షించాడు కాని మరణానికి అప్పగించలేదు అని అన్నాడు. చూడు సహోదరుడా! నీవు చెప్పిన మాట నాకు ఎలా వినపడుతుందో చెప్పమంటావా? అని నేనిలా చెప్పాను, బ్రదర్ "యస్.ఐ గారు నన్ను తీసుకెళ్ళి సెల్‌లో వేసి చితక బాదేసారు, కాని నన్ను చంపలేదు" అన్నట్లుంది. అది దీవెనా? దీవెన అనేది ఎలా ఉంటుందో వీళ్ళకి తెలుసా? చదవండి ద్వితీ 28:1-14.

ఒక మతశాఖ పాస్టర్ తన కుమారుల దుర్మార్గము విషయంలో పశ్చాత్తాప పడక, వాక్యంతో కవర్ చేసుకుంటున్నాడు. బ్రదర్, సమూయేలు కుమారులు, ఏలీకుమారులు ఎలాగున్నారో మీకు తెలియదా? తల్లిదండ్రులు భక్తులైనంత మాత్రాన పిల్లలు భక్తులుగా ఉండాలని లేదే? అందుకే నా కుమారులు అన్యులుగా ఉన్నారు అన్నాడు. ఇలాంటి వేషధారులకు పరిశుద్ధాత్మ అయితేనే కరెక్టు సమాధానం చెపుతుంది. దైవసేవకులు సహితం సమాధానం చెప్పలేరు హోషేయ 5:7 చదవండి. యావెకు విశ్వాసఘాతకులై అన్యులైన పిల్లలను కన్నారట. యోబువలె (యోబు 1:5) పిల్లల విషయంలో పశ్చాత్తాపపడటం మొ॥నవి చేయరు గాని వాక్యంతో వాళ్ళ తప్పులను కవర్ చేసుకోవడానికి ప్రయత్నిస్తారు. చెడిపోయిన కుటుంబాలనే మాదిరిగా ఎందుకు తీసుకోవాలి? చాలా మంచి

కుటుంబాలు బైబిల్లో ఉన్నవిగదా! వాటినెందుకు మాదిరిగా తీసుకోరు? అది ఒక వేషధారణ ఆత్మ, వాళ్ళు అలాంటి వాక్యములే తీసుకొని కవర్ చేసుకుంటారు. సరిదిద్దుకోవడానికి ప్రయత్నించరు. ఎవరైనా సరిదిద్దే వాక్యములు చూపిస్తే వారిపై పగబడతారు, ద్వేషం పెంచుకుంటారు.

కుటుంబాల్లోనే మోసం తాండవమాడుతున్న రోజులివి. తల్లిదండ్రులు పిల్లలకొరకు ఆస్తి సమకూరుస్తారు (2కొరింథీ 12:14) గృహము, విత్తము పితరులు ఇచ్చే స్వాస్థము (సామెతలు 19:14) గర్భఫలము యావె ఇచ్చుబహుమానము (కీర్తనలు 127:3) నీ భోజనపు బల్లచుట్టు నీ పిల్లలు (కీర్తనలు 128:3) నీ పిల్లల పిల్లలను నీవు చూచెదవు (కీర్తనలు 128:6, ఆది 33:5) మొ॥గు వాక్యములు పాస్టర్లకు బాగా తెలుసు. పిల్లలు అంటే కుమారులు-కుమార్తెలు అని అందరకూ అర్ధం అవుతుంది. తల్లిదండ్రుల ఆస్తి పంచుకునేటపుడు కూడా మోసమే. చెడు తల్లిదండ్రులు ఒకర్ని ఒక చూపు మరొకర్ని మరో చూపు చూస్తూ ఉంటారు. కూతురుని ఒకచూపు, కోడలిని వేరొక చూపు : కుమారుడ్ని ఒక చూపు అల్లుడిని వేరొక చూపు చూస్తుంటారు. ఇట్టి పాపపు తల్లిదండ్రులవలన కుటుంబాలలో కలహాలు, గొడవలతో పోలీస్‌స్టేషన్లుకి, కోర్టులకి తిరగవలసివస్తుంది. తల్లిదండ్రుల మోసం వలన పిల్లలు బాధలు అనుభవించవలసిందే. వీళ్ళంతా భక్తిపరుల్లా వేషం వేసి క్రియల్లో మోసం చేసిన దగాకోరులైన తల్లిదండ్రులు. కుటుంబాలలో ఎవరైనా చనిపోతే ఆడపిల్లలు వచ్చి ఏడవాలి. అదే ఆస్తి పంచుకునేటప్పుడు ఆడపిల్లలు రాకూడదు. ఆడపిల్లలకు రావలసినదానిని మగపిల్లలు పంచేసుకుంటారు. ఇది క్రైస్తవులు, పాస్టర్లు చేసే పని. ఇది వాక్యవిరుద్ధం కాదా! కుటుంభ యజమాని అయిన తండ్రి (తల్లికాదు) అనేవాడు ఆడపిల్లలకు పెండ్లిచేయడంలో నిర్ణయం తీసుకోవలసినవాడు (ఆది 29:26, నిర్గమ 18:8, 1సమూ 17:25, 1కొరింథీ 7:36-38) తల్లి-తండ్రి అనేవారు పిల్లలకు ఆస్తి సమకూర్చాలి (2కొరింథీ 12:14) దానిని అందరికీ సమానంగా పంచి ఇవ్వాలి. అందరినీ సమానంగా దీవించాలి. సహోదరుల పిత్రార్జితము దొంగిలించువాడు మోసగాడు(లూకా 12:13). మోసగాళ్ళు ఎలోహీం సేవచేయుటకు అర్హులు కారు. కుమారులు-కుమార్తెలు యావె బిడ్డలు (కీర్తనలు 144:12) వారిని లోకసంబంధులు విడదీసినట్లు విడదీయువాడు సాతాను సంబంధి. తండ్రి అనేవాడు కుమారులను ఎలా చూస్తాడో, కుమార్తెలను అటులనే చూడాలని వాక్యం ఋజువు చేస్తుంది. యెహోషువ 15:18,19, న్యాయాధి 1:14,15. భక్తిపరులైన తండ్రులు అలాచేస్తారు. భక్తిహీనులు పిల్లలకే కాదు ఎవరికీ న్యాయం చేయలేరు (సామెతలు 21:6) మోసకరమైన తండ్రులు పిల్లలమధ్య విబేధాలు సృష్టిస్తారు. కొంతమంది "**కామానికే పిల్లలను కన్నారా?**" అన్నట్లుంటారు. పిల్లలను కనేసి వాళ్ళ బాగోగులు చూడకుండా మోసకరంగా ప్రవర్తిస్తూ ఉంటారు. అందుకే కుటుంబాలలో కలహాలు, కొట్లాటలు, మొ॥నవి.

ఒకసారి ఒకామె "నాకోసం ప్రార్ధన చేయండి నా అల్లుడు నన్ను చాలా బాధలు పెట్టేస్తున్నాడు" అంది. అసలు విషయం ఏమిటి చెప్పమంటే: కూతురిని పురుటికి అని తీసుకొచ్చింది, గొడవలు మొదలెట్టింది. అల్లుడు తీసుకుపోయి 3 నెలలు తనే చూసుకున్నాడు. ఈలోగా కాళ్ళు పట్టుకొని ఏడ్చి ఏదో ముద్దు-ముచ్చటకోసం అని ఒక నెలరోజులు పంపమని అడిగితే అల్లుడు పంపాడు. నెలరోజుల తర్వాత మంచిగా పంపించెయ్యాలిగదా! మూర్ఖురాలు పంపలేదు, ఆమె ఇష్టం వచ్చినట్లుగా సాతాను ఆత్మతో ప్రవర్తిస్తుంటే ఏ అల్లుడు ఊరుకుంటాడు? పరాయివాళ్ళ భార్యలను తీసుకొచ్చి మన ఇంట్లో పెట్టుకుంటే పరమతండ్రే సహించడంలేదు. మానవమాత్రులు ఏమి సహిస్తారు? ఎంతకాలం సహిస్తారు?

అయినా పురుటాలను గూర్చి బైబిలు ఏమి చెప్తుందో చదవండి (లేవీ 12వ అధ్యాయం) మగపిల్లను కంటే 7+1+33=41 రోజుల తర్వాత అంటే నెల10రోజుల తర్వాత ఆమె పరిశుద్ధ స్థలమునకు వెళ్ళవచ్చుననీ, ఆడపిల్లను కంటే 14+66=80 రోజుల తర్వాత అంటే 2నెలల 20 రోజులు తర్వాత ఆమె పరిశుద్ధస్థలానికి వెళ్ళవచ్చునని స్త్రీని తయారు చేసిన సృష్టికర్త చెప్తుంటే, 3 నెలలనీ, 6నెలలనీ, 9నెలలనీ, 12నెలలనీ సాతాను సోదె చెపుతూ సంసారాలు విడదీసేవారిని పోలీస్‌స్టేషన్‌కి (మత్తయి 5:23-26)లాగితే తప్పా? వాక్యానికి లొంగనపుడు మనిషి ఏమి చేస్తాడు? అధికారులకు అప్పగించాలి. దుష్టపనులు చేసేవారిని ఏమిచేయాలి? అదే జరుగుతుంది. భర్త-భార్యల మధ్య దూరడమే సాతానుపని. అలాంటివారికి ప్రార్ధనలు చేయకూడదు వాక్యంతో బుద్ధిచెప్పి పంపాలి. సమాధానం ఎందుకు ఉండదు? మోసగాళ్ళకీ-సత్యసంబంధులకీ సమాధానం ఎలా కుదురుతుంది? యెజెబేలు చేయవలసిన పనులన్నీ చేసి నీతిమంతుడైన నాబోతును చంపించి, అతని ద్రాక్షతోట కబ్జాచేసింది. దానికి ప్రతీకారంగా పరమతండ్రి యెహూను లేపి యుద్ధానికి పంపాడు. పరమతండ్రే యుద్ధానికి ఆయుత్తపరిస్తే ఇక సమాధానం అనే ప్రసక్తి ఉండనే ఉండదు. (2రాజులు 9:18-22) అందుకే కుటుంబాలలో కలహాలు, గొడవలు, పోలీస్‌స్టేషనుకి వెళ్ళడం, కోర్టుకి లాగడం మొ॥నవి. పరమతండ్రి సమాధానమునకు కొంత సమయం ఇస్తాడు. ఆ సమయంలో సమాధానపడాలి. అది దాటిన తర్వాత ఇక సమాధానం ఉండదు, శిక్షకు సిద్ధపడవలసిందే అదే విషయం మత్తయి 5:23-26 మరియు ప్రకటన 2:21-23 ఋజువుచేస్తుంది. అందుకే ఈనాడు అనేకమంది క్రైస్తవులు పోలీస్‌స్టేషన్లచుట్టూ, కోర్టులచుట్టూ తిరుగుతున్నారు. పుట్టుక నుండీ మోసమును అభ్యాసం చేసుకుంటారు. మారుమనస్సు పొందామని చెపుతారు, దేవుడి సేవ చేస్తున్నామంటారు గాని మోసమును మాత్రం వదలరు అందుకే సమాధానం లేని జీవితాలు.

అబ్రహాము భార్యను బట్టి అబీమెలెకుకు బాధలు ఏర్పడ్డాయి ఆది 20:18

సమ్సోను భార్యను బట్టి ఫిలిష్తీయులు బాధలు అనుభవించవలసి వచ్చింది. న్యాయాధి 15:1-7.

పరుల సంసారాలతో ఆడుకునే వాళ్ళకు అదే గతి పడుతుంది.

వాక్యం బాగా తెలుసు అన్నవాళ్ళతోనే ఎక్కువ బాధలుకి గురిఅవ్వవలసి వస్తుంది. ఒకతను పాస్టర్ మామయ్యకు దత్తతకు వెళ్ళిపోయాడు. దత్తతకు పోయినవాడు మరళా వచ్చి తల్లిదండ్రుల ఆస్తిలో భాగము పొందుట వాక్యప్రకారం తప్పు కాదా? తప్పు అని తెలుసు కాని ఇక్కడ వాక్యంతో సంబంధం ఉండదు. వాక్యం పాస్టర్‌గా ఎదుటి వారికి బోధించడానికే గాని తనకు మాత్రం కాదేమో? మామయ్య ఆస్తి కొట్టివేయడానికి అక్కడ దత్తత నాటకం, ఇక్కడ తల్లిదండ్రుల ఆస్తి కొట్టివేయడానికి కొడుకుగా నాటకం. ఇలాంటి మోసగాళ్ళు కుటుంబాలలో, సమాజాలలో కూడా ఉన్నారు. వీళ్ళవలనే సత్యసంబంధులకు ఇబ్బందులు.

ఇలా చెప్పుకుంటూ పోతే, అన్నీ అందరూ వాక్యం తెలిసే చేస్తున్నారు. కేవలం వాక్యాన్ని అడ్డుపెట్టుకుని తప్పించుకోవడానికి చూస్తారే గాని తప్పును తప్పుగా ఒప్పుకోరు. లోన ఉన్న సాతాను ఆత్మ ఒప్పుకోనివ్వదు.

వాక్యంతో సరిదిద్దుకుని, తన తప్పును ఒప్పుకుని దానిని విడిచిపెట్టువారిని చూసి పరమతండ్రి సంతోషిస్తాడు, వారిని దీవిస్తాడు. కాని సమర్థించుకునే వారిని, సరిపెట్టుకునేవారిని పరమతండ్రి సిగ్గుపరచి, శిక్షించకమానడు

గనుక సహోదరుడా! సహోదరీ! వాక్యం నిన్ను సరిదిద్దుతున్నప్పుడు, అంగీకరించు. నీ తప్పుని సరిదిద్దుకో, సత్యమును అంగీకరించు. పరమతండ్రి ద్వారా దీవెనలు పొందుకో. ఆయన వాక్యము మనుష్యులను సరిదిద్దుతుంది

## 2010 బైబిలు పండుగలు మరియు నెలపొడుపులు

| | | |
|---|---|---|
| 1. నూతన సంవత్సరము | అబీబ్ 1 | మార్చి 16 |
| 2. పస్కా పండుగ | అబీబ్ 14 | మార్చి 29 |
| 3. పులియని రొట్టెల పండుగలు | అబీబ్ 15-21 | మార్చి 30-ఎప్రిల్ 5 |
| 4. పెంతెకోస్తు పండుగ | సీవాన్ 10 | మే 23 |
| 5. జ్ఞాపకార్ధ శృంగధ్వని పండుగ | ఏతనీమ్ 1 | సెప్టెంబర్ 9 |
| 6. పాప ప్రాయశ్చితార్ధ పండుగ | ఏతనీమ్ 10 | సెప్టెంబర్ 18 |
| 7. పర్ణశాలల పండుగ | ఏతనీమ్ 15-21 | సెప్టెంబర్ 23-29 |
| 8. అంత్య మహా విశ్రాంతి దినము | ఏతనీమ్ 22 | సెప్టెంబర్ 30 |

| | |
|---|---|
| 1. అబీబ్ 1 | మార్చి 15 సాయంత్రం |
| 2. జీఫ్ 1 | ఏప్రిల్ 14 సాయంత్రం |
| 3. సీవాన్ 1 | మే 13 సాయంత్రం |
| 4. తమ్మూజ్ 1 | జూన్ 12 సాయంత్రం |
| 5. అవ్ 1 | జూలై 11 సాయంత్రం |
| 6. ఏలూల్ 1 | ఆగష్టు 10 సాయంత్రం |
| 7. ఏతనీమ్ 1 | సెప్టెంబర్ 8 సాయంత్రం |
| 8. బుల్ 1 | అక్టోబర్ 8 సాయంత్రం |
| 9. కిస్లేవ్ 1 | నవంబర్ 6 సాయంత్రం |
| 10. టెబెత్ 1 | డిశెంబర్6 సాయంత్రం |
| 11. సెబాట్ 1 | జనవరి 4 సాయంత్రం |
| 12. ఆదార్ 1 | ఫిబ్రవరి 3 సాయంత్రం |

# యషువ మెస్సీయ కాడా - 7 సీరియల్

యషువ మెస్సీయ కాదు అని బోధించే అబద్దబోధకుల కొరకు, వారి తప్పుడు వ్యాఖ్యానములకు ఇంటర్‌నేషనల్‌గా సమాధానములు వ్రాసిన వారి వెబ్‌సైట్స్ నుండి కొన్ని వ్యాసములు మన వెబ్‌సైట్‌లో (**www.yahshuaismessiah.hd1.in**) పొందుపరిచాము. కావలసినవారు మన వెబ్‌సైట్ లోనికి వెళ్లి వాటిని డౌన్‌లోడ్ చేసుకుని చదువుకొనవచ్చును.ఆ వ్యాసముల వివరములు ఈ క్రింద పొందుపరుస్తున్నాము:

1. యషువ మెస్సీయ కాడా?
2. కీర్తనలు 2 మరియు 22 అధ్యాయముల వివరణ
3. దానియేలు 70 వారముల వివరణ
4. యెషయా 52:13 నుండి 53:1-13 వివరణ
5. జెకర్యా 12:10 మరియు కీర్తనలు 22:14-18 వివరణ
6. డాక్టర్ మైకేల్ బ్రౌన్ గారి పుస్తకముల పరిచయం
7. యూదుల కొరకైన మెస్సీయ ప్రవచనములు
8. తోరాలోని మెస్సీయ
9. మెస్సీయలో నెరవేరిన ప్రవచనములు
10. యెషయా 53వ అధ్యాయం మీద యూదుల రబ్బీలకు బహిరంగ లేఖ
11. రబ్బీ కద్దూరి మెస్సీయ నామమును బయలుపరచుట
12. యెషయా 7:14 మరియు 9:6 పై వివరణ
13. యెషయా 53వ అధ్యాయం ఇశ్రాయేలీయుల దేశం కొరకు కాదు
14. 315 మెస్సీయ ప్రవచనములు
15. యెషయా 53వ అధ్యాయం పూర్తి వివరణ
16. యషువ నందు నెరవేరిన మెస్సీయ ప్రవచనములు.
17. ఆదికాండం నుండి మలాకీ వరకు గల మెస్సీయ ప్రవచనములు
18. బాధింపబడుచున్న మెస్సీయ
19. యూదుల రబ్బీలకు మార్టీ జవాబులు
20. పాతనిబంధన ప్రవచనములు మెస్సీయలో నెరవేరినవి
21. నెరవేరిన మెస్సీయ ప్రవచనములు
22. మెస్సీయ గుణగుణములు
23. దానియేలు 70 వారముల వివరణ
24. పాతనిబంధన కాలక్రమము
25. యెషయా 7:14పై మార్టీ జవాబు
26. మెస్సీయ రెండు రాకడలను గూర్చిన వివరణ
27. ఆత్మ చనిపోతుందా అనే అనుమానానికి జవాబు
28. దానియేలు గ్రంథ పూర్తి వివరణ
29. యెషయా 53వ అధ్యాయంపై యూదుల రబ్బీల మోసం(హఫ్తారా)
30. యిర్మీయా 31:15, మత్తయి 2:16-18ల వివరణ
31. హోషేయ 11:1పై వివరణ
32. ప్రవక్త దానియేలు కాలక్రమము
33. మెస్సీయయే మెల్కిసెదెకు
34. హెబ్రీలో యెషయా 53వ అధ్యాయం
35. యూదుల 7 ప్రాముఖ్య అభ్యంతరములకు జవాబు
36. పొడవబడుటను గూర్చిన వివరణ
37. యెషయా 53వ అధ్యాయం ఇశ్రాయేలుదేశంనకు కాదు అనుటకు 10 ఋజువులు
38. యెషయా 1-10 అధ్యాయములలోని మెస్సీయ ప్రవచనములు
39. యెషయా 11వ అధ్యాయములోని మెస్సీయ ప్రవచనములు
40. యెషయా 12-14 అధ్యాయములలోని మెస్సీయ ప్రవచనములు
41. యెషయా 42-48 అధ్యాయములలోని మెస్సీయ ప్రవచనములు
42. యెషయా 49వ అధ్యాయములోని మెస్సీయ ప్రవచనములు
43. యెషయా 50-51 అధ్యాయములలోని మెస్సీయ ప్రవచనములు
44. యెషయా 52,53 అధ్యాయములలోని మెస్సీయ ప్రవచనములు
45. యెషయా 54-66 అధ్యాయములలోని మెస్సీయ ప్రవచనములు
46. యూదుల తోరా మెస్సీయ ఎప్పుడు చనిపోతాడో చెపుతుందా?
47. యషువ మెస్సీయ వంశావళి వివరణ
48. 70 వారములు
49. యోసేపు కుమారుడైన మెస్సీయ
50. సెప్టుజెంట్ మరియు క్రొత్తనిబంధన
51. అల్మా అన్నా, బెతుల్లా అన్నా కన్యక అనే అర్థం
52. క్రమమైన రీతిలో వంశావళి
53. ది ఆర్తొడాక్స్ జూయిష్ బైబిల్
   (**యషువ యే మెస్సీయ అని నమ్మిన యూదుల తర్జుమా బైబిలు**)
54. యషువ మెస్సీయ కాడా సీరియల్-1
   (**దీపవృక్షం ఎడిటర్ కుమార్ రాజా యొక్క తప్పుడు బోధకు మా సమాధానములు**)
55. యషువ మెస్సీయ కాడా సీరియల్-2
56. యషువ మెస్సీయ కాడా సీరియల్-3
57. యషువ మెస్సీయ కాడా సీరియల్-4
58. యషువ మెస్సీయ కాడా సీరియల్-5
59. యషువ మెస్సీయ కాడా సీరియల్-6
60. యషువ మెస్సీయ కాడా సీరియల్-7

గనుక ప్రియ పాఠకులారా!

యషువ మెస్సీయ కాదు అని బోధించే అబద్దబోధకులు ఎవరైనా మీకు ఎదురయితే, మీరేమీ కంగారు పడవలసినది లేదు. మాతో సంప్రదించండి. వాళ్ళు అడిగే ప్రతీ చెత్త ప్రశ్నలకు సమాధానములు మనదగ్గర ఉన్నాయి. యూదులలో నుండి యషువను మెస్సీయగా నమ్మిన వారు తర్జుమా చేసి వ్రాసిన క్రొత్తనిబంధన కూడా మనవద్ద ఉన్నది. కంప్యూటర్‌లో చదువుకునే వారెవరైనా మమ్ములను సంప్రదించవచ్చును. కడవరి కాలములో ఉన్నాము గనుక అనేకరకములైన బోధలు, బోధకులు మనమధ్య సంచరిస్తూ ఉంటారు. అట్టివారిని గూర్చి సత్యసంబంధులు కలవరపడవలసింది గాని, కంగారు పడవలసింది గాని ఉండదు. మీకు ఇట్టి అబద్దబోధకుల విషయంలో ఏ సహకారం చేయడానికైనా నేను/మేము ఎల్లప్పుడూ సిద్దంగా ఉన్నామనే సంగతి మర్చిపోవద్దు

మెస్సీయ పరిచర్యలో
సత్యమునకై పోరాటం

**ఎడిటర్ నోట్**

ప్రియ పాఠకులకు షలోం. పత్రికను ఉచితముగా పొందుచున్నవారు తప్పక సం॥ర చందా రూ.50/- పంపి పత్రికను పొందవలెను. ఈ పరిచర్య ద్వారా బాప్తీస్మము పొంది సత్యములో నడచుచున్న సహోదరులు తప్పక పత్రిక పరిచర్యకై సహకరించవలెను. దూరముగా ఉన్న సహోదరులు తమ కానుకలను ఆన్‌లైన్ ద్వారా పంపించవచ్చును.

Isaac E. Kusuma
Online A/C No. **10664134898**
Bank Code 0885
SBI, Narsapur, W.G.Dt

Isaac E. Kusuma
Online A/C No. ABG **1002500 1028**
Bank Code 0361
Andhra Bank, Malikipuram

**Printed, Published and Owned by Isaac. E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram -533 253. E.G. Dt. and Publsihed at Malikipuram Editor Isaac E. Kusuma.** **All rights reserved**